
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి : 5 సంచిక : 305 ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ సోమవారం 18.05.2026 పేజీలు : 12 వెల : 6/-

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'సరస్వతి అంత్య పుష్కరాల' ఆహ్వానం

- భూపాలపల్లిలో 'సరస్వతి అంత్య పుష్కరాలు' : సీఎం రేవంత్‌కు దేవాదాయ శాఖ ఆహ్వానం
- కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి క్షేత్రంలో వేడుకలు.. ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం
- మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సీఎంకు పుష్కరాల ఆహ్వాన పత్రిక అందజేత
- మే 21 నుంచి త్రివేణీ సంగమ మహోత్సవం.. హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



విజేత, హైదరాబాద్, మే 17 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర త్రివేణీ సంగమ క్షేత్రమైన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం వద్ద, ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన "సరస్వతి అంత్య పుష్కరాల" మహోత్సవం లో ము ఖ్య అతిథిగా పాల్గొనాల్సిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారిక ఆహ్వానం అందింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ఆలయ అర్చక బృందం, ఉన్నతాధికారులు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్కరాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఆహ్వాన వేడుక సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి ప్రత్యేక వేదాశీర్వచనం చేసి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను, శేష వస్త్రాన్ని బహూకరించారు. ఈ సమావేశంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో పాటు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు మరియు కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) మహేష్ పాల్గొని పుష్కరాల ఏర్పాట్లను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

- ఫలితాలు విడుదల చేసిన కేశవరావు
- eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌లో ర్యాంకులు
- పరీక్షలు పూర్తయిన ఆరో రోజే ఫలితాలు



విజేత, హైదరాబాద్, మే 17 : తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ (EAPCET) ఫలితాలు విడుదలయ్యాయి. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి సమక్షంలో ఆదివారం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌లో తమ ర్యాంకులను తెలుసుకోవచ్చు. పరీక్షలు పూర్తయిన కేవలం ఆరో రోజే ఫలితాలను విడుదల చేస్తుండటం ఈసారి ప్రత్యేకత. ఈ ఏడాది పరీక్ష రాసిన వెంటనే ప్రాథమిక కీ ఆధారంగా కంప్యూటర్ స్క్రీన్‌పైనే మార్కులు కనిపించేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంజినీరింగ్ విభాగంలో 1,97,241 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 84,954 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎం. రుషి (ఉప్పల్) ఫస్ట్ ర్యాంక్ (156.64/160) సాధించగా.. అన్షుల్ (మూసాపేట) రెండో ర్యాంక్ (148.70), ఎం. వంశీధర్‌రెడ్డి (పులివెందుల) మూడో ర్యాంక్ (147.05), జె. రోషన్ మణిదీప్‌రెడ్డి (గుంటూరు) నాలుగో ర్యాంక్ (144.44), ఎ. సాయినిఖిత్ (మహబూబ్ నగర్) 5వర్యాంక్ (143.30) సాధించారు.

## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం : కేటీఆర్



- పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్
- ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు
- నిందితున్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ
- బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్

2

## ఇక నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

- తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు నాలుగు కేటగిరీలు
- కేశవరావు నేతృత్వంలో తొలిసారిగా సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ
- ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం
- రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ
- జిల్లాల పర్యటనలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం



విజేత , హైదరాబాద్, మే 17 : తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు......

2

## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

- యూనిట్-3లో ఎగసిపడిన మంటలు



- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం
- టర్బైన్ వద్ద చెలరేగిన మంటలు
- ఆయిల్ లీకేజీ వల్లే ప్రమాదమని ప్రాథమిక నిర్ధారణ
- ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- ఘటనపై అంతర్గత విచారణకు ఆదేశం

2

## ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఘోర అగ్నిప్రమాదం



వివరాలు 2 లో..

## వాహనదారులకు షాక్

- మళ్లీ పెరిగిన సీఎన్‌జీ ధరలు



2

## ఎబోలా కలకలం

- గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన WHO



ఆఫ్రికాలో ఎబోలా వ్యాప్తిపై హెల్త్ ఎమర్జెన్సీ

ఇప్పటివరకు 88 మంది మృతి

ఈ వైరస్‌కు వ్యాక్సిన్లు అందుబాటులో లేవు


సరిహద్దులు మూసివేయొద్దని WHO సూచన

2

## బండి భగీరథ్ స్వయంగా లొంగిపోయాడు

- న్యాయవాది స్పష్టీకరణ

- బండి భగీరథ్ స్వయంగా లొంగిపోయాడు, అరెస్ట్ చేయలేదన్న న్యాయవాది
- టెక్ పార్క్ వద్ద భగీరథ్‌ను అరెస్ట్ చేశామన్న సైబరాబాద్ పోలీసులు
- భగీరథ్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన మేజిస్ట్రేట్
- అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరణ



విజేత , హైదరాబాద్, మే 17 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేయలేదని, అతనే స్వయంగా లొంగిపోయాడని ఆయన తరఫు న్యాయవాది కరుణా సాగర్ స్పష్టం చేశారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌కు మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించిన కొన్ని గంటల తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు. స్వచ్ఛందంగా లొంగిపోవడాన్ని 'అరెస్ట్'గా చిత్రీకరించడం ద్వారా పోలీసులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. అయితే, సైబరాబాద్ పోలీసులు మాత్రం భగీరథ్‌ను అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. మే 16న రాత్రి 8:15 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచిరేవుల టెక్ పార్క్ వద్ద పక్కా సమాచారంతో భగీరథ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. విచారణలో నేరం అంగీకరించడంతో...

2

## ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!



- తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక
- మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు
- 45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం
- ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన
- వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా

☞ 2

# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

## - యూనిట్-3 లో ఎగసిపడిన మంటలు

విజేత, నల్గొండ, మే 17 : నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్–3లో ఒక్కసారిగా మంటలు ఎగసి పడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యూనిట్–3 పరిధిలోని టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న తెలంగాణ జెన్‌కో ఉన్నతాధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు తెలుసుకోవడానికి అంతర్గత విచారణకు ఆదేశాలు జారీ చేశారు.



# ఇక నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

మొదటిపేజీ తరువాయి..
ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు. గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బండి భగీరథ్ స్వయంగా లొంగిపోయాడు

## : న్యాయవాది స్పష్టీకరణ

మొదటిపేజీ తరువాయి.. అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని, అనంతరం ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించారని తమ ప్రకటనలో పేర్కొన్నారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో మే 8న భగీరథ్‌పై పెట్‌బష ీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు పోక్సో చట్టం కింద సెక్షన్లను చేర్చారు. ఈ కేసులో అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. తన కుమారుడు అరెస్ట్ కాలేదని, న్యాయవాదుల సమక్షంలో విచారణకు హాజరయ్యాడని బండి సంజయ్ సైతం శనివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

# 'సరస్వతి అంత్య పుష్కరాల' ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి.. అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామని, అనంతరం ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించారని తమ ప్రకటనలో పేర్కొన్నారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో మే 8న భగీరథ్‌పై పెట్‌బష ీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు పోక్సో చట్టం కింద సెక్షన్లను చేర్చారు. ఈ కేసులో అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. తన కుమారుడు అరెస్ట్ కాలేదని, న్యాయవాదుల సమక్షంలో విచారణకు హాజరయ్యాడని బండి సంజయ్ సైతం శనివారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

మొదటిపేజీ తరువాయి.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

# ఒకప్పుడు గోధుమ పంటకు అడ్డా... ఇప్పుడక్కడ మన రొయ్య మీసం మెలేస్తోంది!


విజేత, పంజాబ్, మే 17 : ఒకప్పుడు గోధుమ పంటకు ప్రసిద్ధి చెందిన పంజాబ్ బీడు భూముల్లో ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్ రొయ్య హవా నడుస్తోంది. శ్రీ ముక్త్సర్ సాహిబ్ జిల్లాలోని ఉప్పు నీటితో నిండి, వ్యవసాయానికి పనికిరావని వదిలేసిన పొలాల్లో ఓ మహిళా రైతు అద్భుతాలు సృష్టిస్తున్నారు. గోధుమ, వరి పంటలు విఫలమైన చోట ఏపీ నుంచి వెళ్లిన రొయ్య సీడ్‌తో కాసుల పంట పండిస్తున్నారు. పంజాబ్‌లోని ఇన్నాఖేరా గ్రామానికి చెందిన రూపిందర్ కౌర్ ఈ విజయగాథకు స్ఫూర్తిగా నిలిచారు. ఫ్యాషన్ డిజైనింగ్ చదివిన ఆమె, తన కుటుంబంతో కలిసి వ్యవసాయంలోకి అడుగుపెట్టారు. లవణీయత ఎక్కువగా ఉన్న భూముల్లో సంప్రదాయ పంటలు నష్టాలు తేవడంతో, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ అధికారుల సూచనతో రొయ్యల పెంపకం వైపు దృష్టి సారించారు. 2021లో కేవలం 5.5 ఎకరాలతో ప్రారంభమైన వీరి ప్రయాణం, ప్రభుత్వ 60% సబ్సిడీ, బ్యాంకు రుణంతో ఊపందుకుంది. ఈ సాగుకు అత్యంత కీలకమైన 'లిటోపెనేయస్ వన్నమీ' రకం రొయ్య సీడ్‌ను ఆంధ్రప్రదేశ్ నుంచే దిగుమతి చేసుకుంటున్నారు. మొదటి ఏడాదే ఊహించని లాభాలు రావడంతో, పెట్టుబడి మొత్తం తిరిగి వచ్చింది. ప్రస్తుతం సొంత భూమి, లీజుతో కలిపి 35 ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తూ, ఎకరాకు ఏటా రూ. 7 నుంచి 8 లక్షల నికర లాభం ఆర్జిస్తున్నారు. రొయ్యల వ్యర్థాలను ప్రోటీన్‌గా మార్చే బయోఫ్లాక్ వంటి ఆధునిక టెక్నాలజీలను కూడా వినియోగిస్తున్నారు. కేవలం 120 రోజుల్లోనే పంట చేతికి వస్తుండటంతో సంవత్సరానికి రెండు పంటలు తీస్తున్నారు.



# ఎబోలా కలకలం

## గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన WHO

మొదటిపేజీ తరువాయి..
విజేత, న్యూ ఢిల్లీ, మే 17 : కాంగో, ఉగాండా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఆదివారం అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఇప్పటివరకు 300కు పైగా అనుమానిత కేసులు, 88 మరణాలు నమోదైనట్లు డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గెబ్రియేసస్ వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితి కొవిడ్–19 లాంటి మహమ్మారి కాదని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేసింది. అంతర్జాతీయ సరిహద్దులను మూసివేయాల్సిన అవసరం లేదని సూచించింది. ప్రస్తుత ఉద్ధృతికి 'బుండిబుగ్యో' అనే అరుదైన ఎబోలా వైరస్ వేరియంట్ కారణమని అధికారులు గుర్తించారు. ఈ అరుదైన వైరస్‌కు ఇప్పటివరకు ఎలాంటి చికిత్సలు లేదా వ్యాక్సిన్లు లేవు. కాంగో, ఉగాండాల్లో గతంలోనూ ఎబోలా వ్యాపించింది. అయితే 'బుండిబుగ్యో' వేరియంట్ వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది. ఇదే వేరియంట్ తొలిసారి 2007–2008లో ఉగాండాలో కనిపించింది. అప్పట్లో ఈ వైరస్ బారిన పడి 37 మంది ప్రాణాలు కోల్పోయారు. రెండోసారి 2012లో కాంగోలోని ఇసిరోలో 29 మంది మరణించారు.



## ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో

# ఘోర అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..
విజేత, రాజస్థాన్, మే 17 : రాజస్థాన్‌లో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లోని ఓ ఏసీ కోచ్‌లో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అధికారులు సకాలంలో స్పందించడంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని రైల్వే అధికారులు తెలిపారు. కేరళలోని తిరువనంతపురం నుంచి ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్‌కు వెళ్తున్న 12431 రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం 5:15 గంటల సమయంలో రాజస్థాన్‌లోని కోటా సమీపంలో ఉన్న విక్రమ్‌గఢ్ అలోట్ రైల్వే స్టేషన్ వద్ద రైలు బీ–1 ఏసీ కోచ్‌లో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో కోచ్‌లో 68 మంది ప్రయాణికులు ఉన్నారు. వెంటనే అప్రమత్తమైన రైల్వే సిబ్బంది మంటలు వ్యాపించిన కోచ్‌ను రైలు నుంచి వేరు చేశారు. ముందుజాగ్రత్త చర్యగా ఓవర్ హెడ్ ఎలక్ట్రిక్ వైర్ల (OHE) సరఫరాను నిలిపివేశారు. బోగీ నుంచి దట్టమైన నల్లటి పొగలు భారీగా ఎగసిపడ్డాయి. ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించి, ఇతర కోచ్‌లలోకి మార్చారు. కోటా స్టేషన్‌లో ప్రయాణికుల కోసం మరో అదనపు కోచ్‌ను జతచేస్తామని అధికారులు ప్రకటించారు.

# వాహనదారులకు షాక్ మళ్లీ పెరిగిన సీఎన్‌జీ ధరలు

మొదటిపేజీ తరువాయి..
విజేత, న్యూ ఢిల్లీ, మే 17 : వాహనదారులపై ఇంధన భారం మరింత పెరిగింది. సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచింది. కేజీకి ఒక రూపాయి చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల వ్యవధిలో సీఎన్‌జీ ధరలు రెండోసారి పెరిగాయి. శుక్రవారం కేజీ గ్యాస్‌పై రూ.2 చొప్పున పెంచారు. దీంతో మూడు రోజుల వ్యవధిలో సీఎన్‌జీ వాహనదారులపై రూ.3 అదనపు భారం పడినట్లయింది. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధర కేజీ రూ.80.09 కి చేరింది. నోయిడా – గాజియాబాద్ ప్రాంతంలో ఈ రేటు రూ. 88.70 గా నమోదైంది. ముంబయి లో రూ.84.09కి, హైదరాబాద్‌లో రూ. 100కు చేరింది. పశ్చిమాసియా యుద్ధం, హర్మూజ్ జలసంధిలో ఆంక్షల నేపథ్యంలో గ్యాస్, చమురు ట్యాంకర్లు నిలిచిపోయిన విషయం తెలిసిందే. దీంతో అంతర్జాతీయ ఉత్పత్తి, సరఫరా దెబ్బతిన్నాయి. దీంతో ఇంధన కొరత ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగాయి. ఫలితంగా దేశీయంగానూ ధరల పెంపు అనివార్యమైంది.

## బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం

# దేశానికే అవమానం : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 17 : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్– నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశార న్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమై న పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.





విజేత రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్, హెల్త్ కార్డు ల ప్రక్రియను వేగవంతం చేయాలి**

**టి డబ్ల్యూ జె ఎఫ్ వికారాబాద్ జిల్లా మహాసభ లో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య**







విజేత, వికారాబాద్ ప్రతినిధి : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం లో మరింత వేగం పెంచాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏండ్ల తరబడి సమస్యలు పెండింగ్ లో ఉండటం తో జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని గుర్తుచేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా అక్రెడిటేషన్ లు లేక అష్టకష్టాలు పడ్డారని అభిప్రయపడ్డారు. ఎట్టకేలకు అక్రిడిటేషన్ లు, ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో రెండు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ లో జర్నలిస్ట్ సంఘాల అభిప్రాయం తీసుకోకపోవడం పై నిరసన తెలిపారు. హైదరాబాద్ తో పాటు జిల్లా కేంద్రాలో మహిళా జర్నలిస్టుల సంఖ్య పెరుగుతోందనీ, వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పని చేసే చోట నుంచి ఇంటివరకు రాత్రి పూట రవాణా వసతిని ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెడుతున్న నూతన హెల్త్ కార్డుల పథకాన్నీ జర్నలిస్తులకూ వర్తింప చేయాలని కోరారు. సంక్షేమ పథకాలను వీలైంత తొందరగా అమల్లోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల స్వేచ్ఛను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభకు సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ షఫీ అధ్యక్షత వహించగా భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఈ మహాసభలో సీనియర్ జర్నలిస్టులు ఎం రవీందర్, సంజీవ, రాంచందర్, వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**తీర్మానాలు**

1. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డుల మంజూరు ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలి
2. మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి.
3. ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియలో జర్నలిస్టు సంఘాల అభిప్రాయం తీసుకోవాలి
4. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను మరింత చురుగ్గా అమలు చేయాలి. శిక్షణా కార్యక్రమాలను పెంచాలి
5. వికారాబాద్ లోని జర్నలిస్టులకు స్థానికంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నూతన ఎన్నికైన కమిటీ టిడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ 34 మంది జర్నలిస్టులతో ఎన్నికైంది. అధ్యక్షులు గా టి. రాంచందర్, కార్యదర్శి గా ఎం డీ షఫీ, ఉపాధ్యక్షులు గా ఎ.ఆనంద్,మురళి గుప్తా,కె. కృష్ణ గౌడ్ ,సి. శ్రీనివాస్,కె.పాండు, హఫీజ్, బీమాషాప్ప, సహాయ కార్యదర్శులు గా జి.మాణిక్యం, వెంకట్, బసవరాజ్, కృష్ణ, అనిల్, రాజు, మద్దులపల్లి అనిల్ కుమార్, కోశాధికారిగా బి.ప్రశాంత్ కుమార్ , క్రిడల కార్యదర్శిగా వెంకట్, కార్యవర్గ సభ్యులుగా రమేష్, చంద్రశేఖర్, ఎన్. కుమార్, అజీజ్ అలీ, ఉదయ్, మహేందర్, ఏజాజ్, జగన్, అరుణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా ఎం రవీందర్, బి సంజీవ్, వెంకట్ రాం రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా మాసాని వెంకటయ్య తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం కొత్త కమిటీ కి సన్మానం చేశారు.

**ఐఎచ్ఆర్సీఐ ఆధ్వర్యంలో సైదాబాద్ లో**

# చలివేంద్రం ఏర్పాటు



విజేత, హైదరాబాద్ : ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎండలు మండిపోతున్న ఎడల ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో చేసిన కార్యక్రమములో చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఐఎచ్ఆర్సీఐ కుటుంబ సభ్యుల సహకారంతో, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ మేకల దీప ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎచ్ఆర్సీఐ నేషనల్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్ ,నేషనల్ సెక్రెటరీ జనరల్ కల్వ వీరేందర్ ,నేషనల్ కోశాధికారి సరాఫ్ రజినేష్ ,అదన కోశాధికారి సరాఫ్ తులసి చలివేంద్రం రిబ్బెన కట్ చేసి ఓపెన్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన నేషనల్ వైస్ ప్రెసిడెంట్,వాక కృష్ణారావు నేషనల్ లీగల్ అడ్వైజర్ మూర్తి ,తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుస రమేష్ ప్రముఖులు పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆసుపత్రిలోకి చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



విజేత, ఇబ్రహీంపట్నం : రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న వ్యక్తికి అండగా ఆగపల్లి గ్రామస్తులు నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి గ్రామానికి చెందిన అనిరుధ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి గత 15 రోజులుగా కిమ్స్ సన్ షైన్ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్నడు ఆదివారం ఆగపల్లి గ్రామస్తులు వెంకటేష్ గండెంగూడెం, ఉప సర్పంచ్ రమేష్, అందెల ఐలయ్యలు అనిరుద్ చికిత్సకు రూపాయలు 60,000/- ఆర్థిక సహాయం చేశారు.

# యాచారంలో పశువుల దొంగతనాల కలకలం

**- రైతులకు ఎస్‌హెచ్ఓ నందీశ్వర్ రెడ్డి సూచనలు**





విజేత, ఇబ్రహీంపట్నం : యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల పశువుల దొంగతనాలు పెరుగుతుండటంతో రైతన్నలు ఆందోళనలో మునిగిపోయారు. కష్టపడి పెంచుకున్న మూగజీవాలను దొంగలు ఎత్తుకెళ్తుండటంతో బాధిత రైతుల కుటుంబాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో యాచారం ఎస్‌హెచ్ఓ నందీశ్వర్ రెడ్డి రంగంలోకి దిగి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పశువుల దొంగతనాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి అప్రమత్తం చేశారు. రాత్రి వేళ అప్రమత్తంగా ఉండాలి, దొంగతనాలు ఎక్కువగా రాత్రి సమయంలోనే జరుగుతున్నందున పశువుల కొట్టాల వద్ద కాపలా ఉంచుకోవాలి, లైటింగ్ ఏర్పాటు కొట్టాల చుట్టూ సరైన లైటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలు గ్రామంలో తిరుగుతుంటే వెంటనే గమనించాలి. ఏదైనా అనుమానాస్పద ఘటన, వాహనం లేదా దొంగతనం జరిగిన వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎస్‌హెచ్ఓ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "పోలీసులకు వెంటనే సమాచారం అందిస్తే నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుంది. మీ ఒక్క ఫోన్ కాల్ ఎంతో మంది రైతుల మూగజీవాలను కాపాడుతుంది" అని పేర్కొన్నారు. రైతులు సమిష్టిగా ఉంటూ ఒకరికొకరు సహకరించుకుంటేనే ఈ దొంగల ఆగడాలకు అడ్డుకట్ట వేయగలమని పోలీసులు భరోసా ఇచ్చారు. కన్నబిడ్డలలా పెంచుకున్న పశువులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# మృతి చెందిన భారతమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం



విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది గ్యార భారతమ్మ ఇటీవలే అకాల మరణం చెందారు. పేద కుటుంబానికి చెందిన ఆమె మరణం గ్రామంలోని ప్రజా ప్రతినిధులను కలచి వేసింది. గ్రామ పంచాయతీ సిబ్బందిగా ఆమె గ్రామానికి చేసిన సేవలకు గాను, ఆదివారం గ్రామ పంచాయతీ మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు 13,500 /- రూపాయల నగదు, 2.5 క్వింటల బియ్యం ను ఆమె కుటుంబసభ్యులకు అందజేశారు.

# మేడ్చల్ జిల్లా యాదవ మహాసభ ఉపాధ్యక్షుడిగా వల్లపు కుమార్ యాదవ్ నియామకం



విజేత, కుత్బుల్లాపూర్ : అఖిలభారత యాదవ మహాసభ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వల్లపు కుమార్ యాదవ్‌ను నియమించారు. అలాగే 125వ డివిజన్ అధ్యక్షుడిగా జి. శ్రీనివాస్ యాదవ్‌ను నియమించినట్లు మహాసభ నాయకులు తెలిపారు.ఆదివారం జగద్గిరిగుట్టలోని బ్రమరాంబిక కేతమ్మ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జనరల్ సెక్రటరీ, మేడ్చల్ జిల్లా ఇంచార్జి జెకె శేఖర్ యాదవ్ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జెకె శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, సంఘం కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు సంఘ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఆలయ అధ్యక్షుడు గండిరాజు యాదవ్, లేలిన్ నగర్ బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు, సాయి, శ్రీకాంత్, నాగరాజు, ఐలేష్, గట్టయ్య, రాకేష్, వీరయ్యతో పాటు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

# ఫ్రీజర్ బాక్స్ విరాళం

**- అభినందించిన సంగెం గ్రామపంచాయతీ పాలకవర్గం**



విజేత, సంగెం : సంగెం మండల కేంద్రంలో మృత దేహాలను భద్రపరచడానికి ఫ్రీజర్ బాక్స్ తన తండ్రి కీశే,, అనుమాస శేఖరయ్య (గంగపుత్ర) జ్ఞాపకా ర్థం కుమారుడు కోడలు అనుమాస, శ్రీధర్ ఉమాదేవి దంపతులు వారి కుటుం బం సంగెం గ్రామ పంచాయతీకి రూ.60,000 విలువ గల ఫ్రీజర్ బాక్స్ ను ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా శ్రీధర్ కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ పేర్ల లలితా రమేష్ ఉప సర్పంచ్ ఆగపాటి రాజు వార్డు మెంబర్లు ఘనంగా సత్క రించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన సమాజ సేవకులు పులి రాజశేఖర్ ను స్థానిక ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఉండిల మల్లికార్జున్, మెట్టుపల్లి కృష్ణ, బిట్ల లలిత, లక్ష్మణ్, గుండేటి అనుషా ,రాజేష్, గుండేటి శ్రీలత,రాజశేఖర్ మరియు సమాజ సేవకులు పులి రాజశేఖర్ తదిరులు పాల్గొన్నారు.

# కల్వర్టు ను ఢీకొట్టిన ట్రాక్టర్

- డ్రైవర్ కు తీవ్రగాయాలు
- ట్రాలీ బోల్తా పడి ప్రమాదం
- చర్ల ఆసుపత్రికి తరలింపు



విజేత, వెంకటాపురం, నూగురు : ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏదిర ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోనే సూర వీడు కాలనీ సమీపంలో ఆదివారం సాయంత్రం ట్రాక్టర్ కల్వర్టును ఢీ కొట్టి ప్రమాదానికి గురైంది. ఢీకొన్న అనంతరం వాహనం అదుపుతప్పి వాహనం రోడ్డు కిందకు దూసుకెల్లగా ట్రాలీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పవన్ కు తీవ్రంగా గాయపడి కాలు విరిగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే ఏదిర 108 ఆంబులెన్స్ ఈఎంటి రాజకుమార్. పైలెట్ కృష్ణ .. సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడికి ప్రథమ చికిత్స అందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గోకుల్ అపార్ట్మెంట్ అధ్యక్షుడిగా మనోజ్ కుమార్



విజేత, హనుమకొండ/ శంభునిపేట : హనుమకొండ నగరంలోని శంభునిపేట 41వ డివిజన్ పరిధిలోని గోకుల్ అపార్ట్మెంట్ నూతన అధ్యక్షుడిగా మనోజ్ కుమార్‌ను నియమించారు.ఈ విషయం తెలుసుకున్న కాలనీల అధ్యక్షుడు కర్ని రవీందర్, మనోజ్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో అపార్ట్మెంట్ అభివృద్ధి, నివాసితుల సమస్యల పరి ష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అపార్ట్మెంట్ సభ్యులు, కాలనీ ప్రతినిధులు పాల్గొని మనోజ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియ జేశారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన అంబటిపల్లి విద్యార్థి

**- విద్య వారోత్సవాలలో భాగంగా పదివేల చెక్కు అందుకున్న పట్టి ప్రణీత్**

విజేత, మహాదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అయిన పట్టి ప్రణీత్ తనకు క్రీడల పైన ఉన్న మక్కువతో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రాష్ట్రస్థా యి వాలీబాల్ క్రీడలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. అందుకుగాను జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 2025-26 విద్యా వారోత్సవంలో భాగంగా స్కూల్ గేమ్స్ ఎస్ జి ఎఫ్ లో అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ క్రీడాలో రాష్ట్రస్థాయిలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన జడ్.పి.హెచ్.ఎస్ అంబటిపల్లి విద్యార్థి పట్టి ప్రణీత్ కు భూపా లపల్లి డీఈవో చేతుల మీదుగా పదివేల రూపాయల చెక్కును అందుకో వడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో జడ్పిహెచ్ అంబటిపల్లి హెచ్ఎం భజన్ నాయక్. ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చల్ల మొండయ్య, ఎస్జిఎఫ్ జిల్లా సెక్రటరీ జైపాల్ .పేట సంఘం అధ్యక్షులు సిరంగి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు అన్వర్ పాషా,రాజబాబు పాల్గొని విద్యార్థిని అభినందించారు. పేదింటి బిడ్డ అంబటిపల్లి గ్రామానికి చెందిన పట్టి



ప్రణీత్ క్రీడల్లో సిల్వర్ మెడల్ సాధించడం పై పాఠశాల ఉపాధ్యాయులు .గ్రామంలోని క్రీడాకారులు. ప్రజలు అతనిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# నగరంపల్లిలో ఘనంగా బోనాల పండుగ





విజేత, గణపురం: గణపురంమండలం నగ రంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మొదట గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా తరలి వెళ్లారు. గ్రామంలోని భూలక్ష్మి , మా లక్షి . పోచమ్మ దేవాలయం, పెద్దమ్మ తల్లి ఆలయం, బీరన్న గుడి వద్ద యాదవ కులస్థులు గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్ర ధారణలో బోనాలు ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ఊరేగింపు కొనసాగింది. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ శాంతి, ప్రజల ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి కోసం బోనాల పండుగ నిర్వహించినట్లు శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యులు వంగ కుమారస్వామి యాదవ్ పెద్ద గొల్ల గొర్రె ఎల్లయ్య యాదవ్ సారగొల్ల లు తెలిపారు.



# బాల్యం నుంచే క్రమశిక్షణ అలవాటు చేయాలి

**- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

విజేత, హనుమకొండ : హనుమకొండ డీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవాల సదస్సులో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు జీవిత విలువ లను కూడా విద్యార్థులకు బోధించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు క్రమశిక్షణ అలవాటు చేస్తే భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ముఖ్యంగా ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ (AI) వంటి ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల భవిష్యత్తు



నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొనియాడారు.

# పాలకుర్తి మార్కెట్‌లో వరి, మక్కల కొనుగోలు కేంద్రాల పరిశీలన

**- రైతు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ డిమాండ్**

విజేత, పాలకుర్తి : పాలకుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరి, మక్కల కొనుగోలు కేంద్రాలను బీజేపీ నాయకులు ఆదివారం సందర్శించి పరిశీలిం చారు.ఈ సందర్భంగా మారం రవికుమార్ మాట్లాడుతూ, రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని నెలలు గడిచినా కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. కొనుగోలు చేసిన కొద్దిపాటి ధాన్యానికే గన్నీ బ్యాగులు, హమాలీ, రవాణా ఖర్చులను రైతులే భరించాల్సి రావడం దురదృష్టకరమ న్నారు.పంట సాగు కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న రైతులు, ధాన్యం అమ్ముకునే దశలో కూడా అదనపు ఖర్చులతో మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని



శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, ఉపాధ్యక్షుడు పబ్బా సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ బానోతు చందు, నునావత్ శంకర్, కేరళ కరుణాకర్, వేమునూరు శ్రీనివాస్, ఇళవెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సీలో 100 శాతం ఫలితాలు సాధించిన కస్తూర్బా పాఠశాల

- ప్రధానోపాధ్యాయురాలు భార్గవిని ఘనంగా సన్మానించిన అడిషనల్ కలెక్టర్
- విద్యా విజయోత్సవంలో అశ్వని తానాజీ వాకడే చేతుల మీదుగా ప్రశంసాపత్రం



విజేత, చొప్పదండి: ఎస్ఎస్సీ పరీక్షల్లో 100శాతం ఫలితాలు సాధించిన చొప్పదండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంప్రధానోపాధ్యాయురాలు భార్గవిని అడిషనల్ కలెక్టర్ అశ్వని తానాజీ వాకడే ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యాశాఖఆధ్వర్యంలోఎడ్యుకేషన్ వీక్ – విద్యా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన సభలో ఈ సన్మానం జరిగింది. చిరు సన్మానంతో పాటు ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్వని తానాజీ వాకడే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించి 100శాతం ఉత్తీర్ణత సాధించడంఅభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థినుల పట్టుదల వల్లే ఈ ఫలితం సాధ్యమైందని కొనియాడారు.ప్రధానోపాధ్యాయురాలు భార్గవి మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు, రాత్రి వేళల్లో స్టడీ అవర్స్ నిర్వహించామని తెలిపారు. సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కస్తూర్బా పాఠశాల నిరూపించిందని, ఇతర పాఠశాలలు స్ఫూర్తిగా తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక





విజేత, కరీంనగర్ : 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.పదో తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ చూపిన. వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాణించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు అందజేసి.. అభినందించారు.పదో తరగతి, ఇంటర్ లో



మొత్తం 11 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా, లక్ష రూపాయలు ప్రోత్సాహం కింద అందజేశారు.బడికి తక్కువ సెలవులు తీసుకుని హాజరు అయిన టీచర్లను సన్మానించారు.

## ది స్కౌట్స్ & గైడ్స్ ఆర్గనైజేషన్‌లో స్కౌట్ మాస్టర్ల పోస్టుల భర్తీల దరఖాస్తుల స్వీకరణ

విజేత కరీంనగర్ : జిల్లాలోని మండలాల వారీగా ది స్కౌట్/గైడ్స్ ఆర్గనైజేషన్ లో పనిచేయడానికి స్కౌట్ మాస్టర్ల ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కరీంనగర్ జిల్లా కమిషనర్ పాల్తీ రాజన్న తెలిపారు.అప్లికేషన్ స్వీకరణ ప్రారంభం మే18వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి 23 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు,షాహిద్ నగర్ ,మసీదు పక్కన మంచిర్యాల్ చౌరస్తా లో గల కరీంనగర్ జిల్లా కార్యాలయంలో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు.

అర్హతలు: ఏదైనా డిగ్రీ పాస్ అయి ఉండాలి. వయస్సు 18 నుండి 30 ఏళ్ల మధ్య ఉండాలి. స్త్రీ, పురుషులు ఇద్దరూ దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.వేతనం: నెలకు రూ.15,000.జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా కమిషనర్ సూచించారు.మరిన్ని వివరాలకు క్రింది నెంబర్ ని సంప్రదించండి. సెల్:9550251453

## విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత



విజేత, చొప్పదండి : చొప్పదండి మండలం ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు536/600 సాధించిన దళిత పేద విద్యార్థి అయిన చాతర్ల హర్షిత్ కుమారు కు అదే పాఠశాలలో 1984-85 సంవత్సరంలో ఏడవ తరగతి చదువుకున్న విద్యార్థులు కలిసి 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్షిత్ కుమార్ తండ్రి అంజయ్య తల్లి లత కూలి పనులు చేసుకుంటు కొడుకు ను చదివించుకుంటున్న సందర్భంలో, భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి, పేరు తీసుకురావాలని,, ఇంకా కూడా భవిష్యత్తులో ఎలాంటి సహాయమైనా తాము చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.

# విద్యా విజయోత్సవంలో 90 శాతం పైగా నమోదుకు గుర్తింపు



విజేత ఇల్లంతకుంట: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా విజయోత్సవ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఎస్ హాజరులో 90 శాతం పైగా నమోదు చేసినందుకు గాను హరికృష్ణ రెడ్డి కి ఘనమైన గుర్తింపు లభించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పాఠశాలల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి హాజరు శాతాన్ని పకడ్బందీగా పెంచడంలో హరికృష్ణ రెడ్డి చూపిన చొరవను ఈ సందర్భంగా అధికారులు ప్రత్యేకంగా కొనియాడారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో జవాబుదారీతనాన్ని పెంచేందుకు ఇటువంటి కృషి ఎంతో అవసరమన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న హరికృష్ణ రెడ్డి ని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇల్లంతకుంట మండల ఉపాధ్యాయులు,తోటి సిబ్బంది ఘనంగా అభినందించారు.

విజేత
కరీంనగర్
కరీంనగర్ , పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

## అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



విజేత, కరీంనగర్ : రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అమ్మ నాగుల రామలక్షి మ ర ణించ గా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాగుల రామలక్ష్మీ భౌతికయానికి నివాళులు అర్పించి వారి అంతి మ యాత్రలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్ధిం చారు

## కరీంనగర్ ఎంపీ ఇన్చార్జిలతో మంత్రి పొన్నం సమావేశం



విజేత, కరీంనగర్ : మినిస్టర్ క్వార్టర్స్ లోనే మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇన్చార్జీలు అబ్జర్వర్లతో జరిగిన ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు జిల్లా అధ్యక్షులు కూడా పాల్గొన్నారు ఈ సమావేశం కరీంనగర్ నియోజకవర్గ రాజకీయాలపై చర్చించేందుకు ఏర్పాటు చేయబడింది

## బండి భగీరథ కేసులో సోషల్ మీడియా పోస్టులపై కేసు నమోదు



విజేత, కరీంనగర్ : కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరద్ కేసులో సోషల్ మీడియా పోస్టులపై చార్మినార్ పోలీసులు కేసు నమోదు చేశారు. ముందస్తు బెయిల్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి మాధవి పై సోషల్ మీడియా లో అనుచిత ఆరోపణలు వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదు అందింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే న్యాయమూర్తి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పదవి ఇస్తారని సోషల్ మీడియా లో పోస్టులు చేసినట్లు హై కోర్టు రిజిస్టర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## బిజెపి నాయకుడు గుండ రామకృష్ణ మరణం పార్టీకి తీరని లోటు



విజేత, చొప్పదండి: చొప్పదండి పట్టణానికి చెందిన బిజెపి పార్టీ సామాజిక కార్యకర్త, పార్టీ నాయకుడు గుండ రామకృష్ణ రెడ్డి గుండె పోటుతో మరణించడం పట్ల బిజెపి పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శిచేపూరిసత్యనారాయణ తెలిపారు.గత దశబ్ది కాలంగా సోషల్ మీడియా ద్వారా నిత్యం భారతీయ జనతా పార్టీ కోసం పనిచేస్తూ, ఆయన ప్రధాని నరేంద్ర మోడీకేంద్ర ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీ కోసం చురుకుగా పనిచేశారు. వారి అకాల మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలపై బగ్గుమన్న ప్రజా సంఘాలు

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)**




విజేత, కొత్తగూడెం : పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ ఆటో ట్రాలీకి తాడు కట్టి లాగి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం. డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్. ఉపాధ్యక్షుడు గోపాలరావు లు మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు మే 15ఉదయం 6 గంటలకు సామాన్యుడు నిద్రలేచేసరికి భారీగా పెట్రోల్, డీజిల్ పై,, 3.రూపాయలు పెంచి అమల్లోకి తెచ్చి వాహనదారులకు భారీ షాక్ ఇచ్చినదనీ,ఆయిల్ కంపెనీలు పశ్చిమాసియా యుద్ధం సంక్షోభం నేపథ్యం.. హార్మోజ్ జల సంధి మూసివేత కారణాలు చెబుతున్నప్పటికీ,, 2014లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చేనాటికి లీటరు పెట్రోలు 70 రూపాయలు ఉండగా.. 2026 నాటికి 114 రూపాయలకు,, డీజిల్ 60 రూపాయలు ఉండగా.. 98 రూపాయలకు పెంచి,, ఈ 12 సంవత్సరాల కాలంలో 25.30 కోట్ల రూపాయలు భారత దేశ ప్రజలపై భారం వేసింది. 145 కోట్ల ప్రజలపై, వ్యవసాయ రంగం, రవాణా, తదితర రంగాలపై ఆర్థిక భారం మోపి నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదం చేసి సామాన్యుడి జీవితం ఖరీదుగా మారిన పరిస్థితి. యుద్ధం రాక మునుపు అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్.. రష్యా వద్ద ముడిచమురు కొనవద్దని నిర్బంధ ఆంక్షలు వేసి, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగేటట్లు వ్యవహరించిన ట్రంప్ పై..మోడీ మౌనం దేనికి సంకేతాలు అర్థం చేసుకోవాలి. ట్రంప్ నిర్బంధ ఆదేశాలతో చమురు దిగుమతి వలన భారత దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టి.. ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపి.. రానున్న కాలంలో పాకిస్తాన్ లాంటి ఆర్థిక పరిస్థితి రావచ్చని నిపుణులు సూచిస్తున్నారు.దీని వలన నిత్యావసర ధరలు మరింత పెరగడానికి దోహదపడతాయి . నరేంద్ర మోడీ వేసిన పన్నుల భారాన్ని రద్దు చేయాలని, ప్రజలంతా వ్యతిరేకించాలని , పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉద్రుక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు వైగోపాలరావు.జిల్లా సహాయ కార్యదర్శి పి సతీష్.ఎం రాజశేఖర్. బైరి వెంకన్న. శీను. పిఓడబ్ల్యూ నాయకురాలు జ్యోతి. నరసింహారావు. మంగమ్మ పాల్గొన్నారు.

# పార్టీ ఓట్ల రక్షణకు వెంటనే BLA-2 ఫారాలు సమర్పించాలి - రేగా కాంతారావు




విజేత, భద్రాద్రి కొత్తగూడెం : పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమం అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభమైన నేపథ్యంలో, BLA-2 (బూత్ లెవల్ ఏజెంట్) ఫారాలను రేపు, ఎల్లుండిలోగా సంబంధిత మండల కార్యాలయాల్లోని ఎలక్షన్ డీటీకి తప్పనిసరిగా సమర్పించాలని కోరారు.నిర్దిష్ట గడువులోగా BLA-2 ఫారాలు సమర్పించకపోతే, భవిష్యత్తులో పార్టీకి చెందిన ఓట్లు తొలగింపునకు గురైనా అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉండదని ఆయన హెచ్చరించారు. అందువల్ల మండల అధ్యక్షులు ప్రత్యేక చొరవ తీసుకుని, ఫారాల సమర్పణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.పార్టీ ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని రేగా కాంతారావు స్పష్టం చేశారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలి

**- లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్**



విజేత తల్లాడ : బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలి లేకుంటే బిజెపి పార్టీ మోడీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు వారు హెచ్చరించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం ప్రజలపై భారాలు మోపటం మోడీ ప్రభుత్వం ఇది దేశ ప్రజలపై భారం మోపటం సరికాదు వారు అన్నారు. ఇజ్రాయిల్ ఇరాన్ అమెరికా యుద్ధాన్ని అడ్డం పెట్టుకొని అంతర్జాతీయ స్థాయిలో ముడిచములు ధరలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం పెట్రోలు డీజీలు వంట గ్యాస్ ధరలను భారీగా పెంచడాన్నితీవ్రంగా విమర్శించారు.బిజెపి ప్రభుత్వం అన్ని రకాల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయే ప్రమాదం ఉందని దశరద్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగి పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు తగ్గించి ప్రజలపై ధరల భారాన్ని పడకుండా చూడాలని లేకుంటే ప్రజాగ్రహానికి బిజెపి మోడీ ప్రభుత్వకీ వచ్చే ఎలక్షన్లో ప్రజలు గట్టిగా గుణపాఠం చెబుతారని వారు అన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా హిందూ సమ్మేళన సభ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అనఘానంద భారతి స్వామీజీ**





విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలో హిందూ సమ్మేళన సభను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాణి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కామయ్యపాలెం దత్తసాయి ఆశ్రమం పీఠాధిపతి అనఘానంద భారతి స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సభలో ఖమ్మం విభాగ్ సహ సంఘ్ చాలక్ ఫణిభట్ల రాజేశ్వర శాస్త్రి ప్రధాన వక్తగా పాల్గొని హిందువుల ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, భారతీయ సంప్రదాయాల విశిష్టతపై ప్రసంగించారు. సమాజంలో హిందువులు ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.హిందూ ధర్మ పరిరక్షణ, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం, భారతీయ విలువలను కాపాడుకోవడం వంటి అంశాలపై సభలో విస్తృతంగా చర్చ జరిగింది. కార్యక్రమానికి పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు, యువత హాజరై సభను విజయవంతం చేశారు.

# ఆర్‌జీపీఎస్‌పై ప్రత్యేక సమావేశం

**- మధిరలో కాంగ్రెస్ పార్టీ భారీ ఏర్పాట్లు**



విజేత, మధిర : ఆర్‌జీపీఎస్ కార్యక్రమంపై ఈ నెల 19న దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ తెలిపారు.మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా మధిరలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశం కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత రామనాథం, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెజెండ్ల సాయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో ఇనిస్టిట్యూషనల్ ఎక్సలెన్స్ బెస్ట్ స్టూడెంట్ ఫెలిసిటేషన్ కార్యక్రమం




విజేత, మధిర : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల ఏడవ రోజు కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో ఇనిస్టిట్యూషనల్ ఎక్సలెన్స్ బెస్ట్ స్టూడెంట్ ఫెలిసిటేషన్ కార్యక్రమాన్ని కళాశాల వర్చువల్ క్లాస్‌రూమ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. రవీంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. కళాశాల పూర్వ విద్యార్థులు, బోనకల్ మండల ఎంఈఓ దామాల పుల్లయ్య ఆంధ్రప్రభ మధిర రిపోర్టర్, మధిర ప్రధాన ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు సాగి బాలస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు. దామాల పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు గ్రామీణ విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని తెలిపారు.సాగి బాలస్వామి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నాయని అభినందించారు.కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిగా ఉంటూనే ఆర్టీసీ డిపోలో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న దోర్నాల రమ్యను సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథులు, అధ్యాపకులను ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు.ఈ రోజుతో విద్యా వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎస్. ఇందిర, డా. పి. సుజాత, డా. కే. రామకృష్ణ, డా. వి. నాగరాజు, ఎస్. జ్యోతి, ఎం. హారిక, పి. మాధురి, కే. వెంకటేష్, పి. శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, పి. లక్ష్మీనారాయణ, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విజేత

నల్గొండ

నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విజేత, వలిగొండ : వలిగొండ మండల కేంద్రంలో ఉజ్వల ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ గురువులు బందారపు లింగస్వామి దంతూరి సత్తయ్య భీమీడి యాదిరెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మా జీవితములో స్నేహం మరపురాని తీపి జ్ఞాపకమని, చదువుకున్న స్నేహితులను కలుసుకోవడం అదృష్టం అని వారు తెలిపారు. అదేవిధంగా అందరం ఒకే వేదికపైకి కలుసుకోవడానికి కృషి చేసిన కౌడే మల్లేశం, కొండూరు ధనుంజయ, సోలిపురం దయాకర్ రెడ్డి,



ఏనుగు సిద్దారెడ్డి మిట్టపల్లి మహేష్, పాశం సంతోష్ రెడ్డీ కి స్నేహితుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు 100% హాజరైన విద్యార్థిని సన్మానించిన ఎంఈఓ శ్రీనివాస్



విజేత, చింతలపాలెం : చింతలపాలెం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల నందు 4వ. తరగతి చదువుతున్న విద్యార్థి బానోతు.నరేష్ తండ్రి గోవిందు అను విద్యార్థి ఒకరోజు కూడా ఆప్సేంట్ కాకుండా 100% హాజరైన విద్యార్థికి చింతలపాలెం ఎంఈఓ శ్రీనివాస్ సన్మానించడం నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రేరేపించి చదువుపై మక్కువ కలిగించే విధంగా ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ సార్ కృషితో ఆ పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులకు గురుకుల సీట్ రావడం కూడా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ సార్ తోటి ఉపాధ్యాయులు సోందుమియా మక్బూల్ బాషా పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అమెరికాలో రోడ్డు ప్రమాదం.. చెర్వుగట్టు యువతి మృతి..!



విజేత, నల్లగొండ : అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామానికి చెందిన గడుసు నవ్య (25) దుర్మరణం చెందింది. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె, ఎం.ఎస్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న సమయంలో లేక్ కంట్రీ క్రౌన్ పాయింట్ వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. కూతురు మరణవార్తతో తల్లిదండ్రులు శ్రీనివాస్ రెడ్డి, శోభ దంపతులు, స్వగ్రామ ప్రజలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. నవ్య మృత దేహాన్ని స్వస్థలానికి రప్పించేందుకు సాయం చేయాలని కుటుంబ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆశ్రయించారు. ఈ ఘటనపై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నవ్య పార్థివ దేహాన్ని త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఆయన రాష్ట్ర ఉన్నతాధికారులతో పాటు అమెరికాలోని తానా (TANA), ఆటా (ATA) ప్రతినిధులతో మాట్లాడి, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.

# బెర్ముడా ట్రయాంగిల్ మిస్టరీ వీడినట్టేనా...!



విజేత, అంతర్జాతీయం : శతాబ్దాలుగా ప్రపంచాన్ని కలవరపెడుతున్న బెర్ముడా ట్రయాంగిల్ మిస్టరీకి సంబంధించిన కీలక విషయాలను శాస్త్రవేత్తలు వెల్లడించారు. అట్లాంటిక్ మహాసముద్రంలోని ఈ ప్రాంతంలో ఓడలు, విమానాలు అదృశ్యం కావడం వెనుక అతీంద్రియ శక్తులు ఉన్నాయనే వాదనలను తోసిపుచ్చుతూ, దీనికి కచ్చితమైన భూగర్భ, వాతావరణ కారణాలు ఉన్నాయని వివరిస్తున్నారు. ఫ్లోరిడా, బెర్ముడా, ప్యూర్టో రికో మధ్య విస్తరించి ఉన్న ఈ త్రికోణాకార ప్రాంతంలో జరిగే ప్రమాదాలకు ముఖ్య కారణం అక్కడి సముద్ర పరిస్థితులేనని నిపుణులు చెబుతున్నారు. ఓషనోగ్రాఫర్ సైమన్ బాక్సాల్, ఛానల్ 5 డాక్యుమెంటరీ 'ది బెర్ముడా ట్రయాంగిల్ ఎనిగ్మా'లో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో 'రోగ్ వేవ్స్' అనే ఆకస్మిక, భీకరమైన అలలు ఏర్పడతాయని తెలిపారు. మూడు వేర్వేరు దిక్కుల నుంచి వాతావరణ వ్యవస్థలు ఇక్కడ కలవడం వల్ల సముద్రం అస్థిరంగా మారి, భారీ నౌకలను సైతం ముంచివేయగల శక్తివంతమైన అలలు పుట్టుకొస్తాయని ఆయన వివరించారు. మరోవైపు, బెర్ముడా దీవి ఉనికి కూడా ఒక శాస్త్రీయ అద్భుతమే. సాధారణంగా అగ్నిపర్వతాలు చల్లారిన తర్వాత దీవులు సముద్రంలో మునిగిపోతాయి. కానీ, 3 కోట్ల ఏళ్ల క్రితమే ఇక్కడ అగ్ని పర్వత కార్యకలాపాలు ఆగిపోయినా, బెర్ముడా దీవి ఇప్పటికీ సముద్ర మట్టానికి పైనే ఉంది. దీనిపై 'జియోఫిజికల్ రీసెర్చ్ లెటర్స్' పత్రికలో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, దీవి కింద సుమారు 20 కిలోమీటర్ల మందంతో, తక్కువ సాంద్రత కలిగిన అగ్ని శిలల పొర ఉందని శాస్త్రవేత్తలు విలియం ఫ్రేజర్, జెఫ్రీ పార్క్ కనుగొన్నారు. ఈ భూగర్భ నిర్మాణమే ఒక రకమైన ఆధారంగా పనిచేస్తూ దీవిని తేలియాడేలా చేస్తోంది. ఈ శాస్త్రీయ వివరణల నేపథ్యంలో, బెర్ముడా ట్రయాంగిల్ చుట్టూ అల్లుకున్న అతీంద్రియ కథలకు ఎలాంటి ఆధారాలు లేవని, మానవ తప్పిదాలు, సంక్లిష్ట వాతావరణ పరిస్థితులే ప్రమాదాలకు కారణమని స్పష్టమవుతోంది.

# కళ్లలో కారం జల్లి తల్లీ కూతురు హత్య

విజేత, నల్లగొండ : నల్లగొండ జిల్లాలో అత్యంత దారుణమైన జంట హత్యలు స్థానికంగా తీవ్ర కలకలం రేపాయి. దుండ గులు అత్యంత అమానుషంగా తల్లీకూతు ళ్ల కళ్లలో కారం కొట్టి, వేటకొడవళ్లతో నరి కి చంపిన ఉదంతం అనుముల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామా నికి చెందిన రుద్రాక్ష సుమలత (40), ఆమె కుమార్తె రుద్రాక్ష లావణ్య (19) శని వారం రాత్రి/ఆదివారం తమ నివాసంలో ఉండగా ఈ ఘోరం జరిగింది. పక్కా ప్రణాళికతో వచ్చిన గుర్తుతెలియని దుండగు లు, మొదట వారిద్దరూ ఎదురు తిరగకుండా ఉండేందుకు కళ్లలో కారం చల్లారు. ఆపై వారు కోలుకునే లోపే విచక్షణారహితంగా నరికి ఘటనా స్థలంలోనే ప్రాణాలు తీశారు.

**భూతగాదాలే కారణమా?**

గ్రామస్తుల కథనం ప్రకారం.. గత కొంతకాలంగా వీరి కుటుంబానికి స్థానిక భూములకు సంబంధించి తీవ్రమైన వివాదాలు నడుస్తున్నాయి. ఈ భూతగాదాల నేపథ్యంలోనే ప్రత్యర్థులు పగ పెంచుకుని, ఇంతటి ఘాతుకానికి ఒడిగట్టి ఉంటారని స్థానికులు బలంగా అనుమానిస్తున్నారు.

**రంగంలోకి దిగిన పోలీసులు:**

నివాసంలో తల్లీకూతుళ్లు రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేశారు. పాత కక్షలు, భూ వివాదాల కోణంలోనే విచారణను వేగవంతం చేశామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ దారుణ హత్యలతో ఇబ్రహీంపేట గ్రామంలో భయాందోళనలు, విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అచ్చం ట్రంప్ లాగే ఉంది

## - వైరల్ అవుతున్న బంగ్లాదేశ్ గేదె!





విజేత, అంతర్జాతీయం : బంగ్లాదేశ్‌లో రెండు తెల్ల గేదెలు ఇప్పుడు స్థానికంగా పెద్ద ఆకర్షణగా మారాయి. ఢాకా సమీపంలోని నారాయణ్‌గంజ్‌లో ఉన్న ఒక ఫామ్‌లోని ఈ గేదెలకు వాటి యజమానులు పెట్టిన పేర్లే ఈ క్రేజ్‌కు కారణం. ఒక గేదెకు 'డొనాల్డ్ ట్రంప్' అని, మరొకదానికి 'బెంజమిన్ నెతన్యాహు' అని పేర్లు పెట్టడంతో, వాటిని చూసేందుకు జనం గుంపులుగా తరలివస్తున్నారు. వాటితో సెల్ఫీలు తీసుకుంటూ సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఇవి వైరల్ అయ్యాయి.

**ట్రంప్ ప్రశాంతం.. నెతన్యాహు దూకుడు..**

'డొనాల్డ్ ట్రంప్' అని పిలుస్తున్న గేదె సుమారు 700 కిలోల బరువు ఉంది. దీని తెల్లటి చర్మం, జుట్టు చూడటానికి ట్రంప్ జుట్టును పోలి ఉందని స్థానికులు సరదాగా అంటున్నారు. "పేరు ట్రంప్‌దే అయినా, దీని స్వభావం చాలా ప్రశాంతం" అని ఓ సందర్శకుడు వ్యాఖ్యానించాడు. యజమాని జియాఉద్దీన్ మ్రిధా సోదరుడు ఈ పేరు పెట్టారు. రెచ్చగొడితే తప్ప ఇది ఎప్పుడూ ప్రశాంతంగానే ఉంటుందని చెబుతున్నారు.

ఇక 'నెతన్యాహు' గేదె బరువు 750 కిలోలకు పైనే ఉంటుంది. దీని ప్రవర్తన మాత్రం పేరుకు తగ్గట్టుగానే చాలా దూకుడుగా, అనూహ్యంగా ఉంటుంది. తరచూ గురకపెట్టడం, హ్యాండ్లర్లపైకి దూకడం వంటివి చేస్తుందని ఫామ్ మేనేజర్ తెలిపారు. దీనికి "చెడ్డ ప్రవర్తన, దుర్మార్గమైన తెలివి" ఉన్నట్లు అనిపిస్తుందని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. ఈద్ అల్-అధా పండుగ నేపథ్యంలో జంతువుల అమ్మకాలు జరిగే ఈ సమయంలో, ఈ రెండు గేదెలు తమ వింత పేర్లతో, విభిన్న స్వభావాలతో బంగ్లాదేశ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

# ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

## విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

విజేత, మామడ : ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లాలో విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని అన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తోందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యాబోధన అందిస్తున్నారని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ బడుల్లోనే విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి అనేక మంది ప్రపంచస్థాయిలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, యానిమేషన్, డాన్స్, పెయింటింగ్ వంటి రంగాల్లోనూ ప్రతిభ కనబర్చాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు.ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారని, ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు.




భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఏసీజీఈ పరమేశ్వర్, అధికారులు, ఎంఈఓలు, విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా సాగాలి

## - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

విజేత, మామడ : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఆదివారం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, లక్ష్మణచందా మండలంలోని రాచాపూర్, సోన్ మండలం బొప్పారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రిజిస్టర్లను పరిశీలించారు. అన్ని రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలన్నారు. ధాన్యం నిర్ణీత తేమ శాతానికి రాగానే తూకం వేసి, లారీల ద్వారా గోదాములకు తరలించాలన్నారు. తూకం వేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రాల్లో నిలువ ఉండకూ



డదని పేర్కొన్నారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం గంజాల్ గ్రామంలోని రైస్ మిల్లును తనిఖీ చేశారు, రైస్ మిల్లులో ధాన్యం అన్లోడింగ్ అవుతున్న తీరును పరిశీలించారు. అన్లోడింగ్ ప్రక్రియ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలన్నారు. సరిపడినంత మంది హమాలీలతో ఎప్పటికప్పుడు అన్లోడింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుంటూ ఉండాలని తెలిపారు.ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు

## - కలెక్టర్ రాజర్షి షా

విజేత, ఆదిలాబాద్ : ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోళ్లలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని, రైతులు ఇబ్బందులు పడకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శనివారం మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన తూకం నిర్వహణ, పట్టీల జారీ, మౌలిక వసతులపై రైతులతో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరించారు. రైతుల విజ్ఞప్తి మేరకు కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు మరో ఐదు అదనపు కాంటాలను ఏర్పాటు చేయాలని ఆదేశించడమే కాకుండా, కజ్జర్ల, తలమడుగు గోదాముల్లో తగిన నిల్వ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వృద్ధ రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఎండల తీవ్రత దృష్ట్యా మార్కెట్ యార్డులో టెంట్లు, మంచినీరు అందుబాటులో ఉంచాలని, రాత్రి వేళల్లో పంట దొంగతనాలకు గురికాకుండా భద్రతను పెంచాలని అధికారులను సూచించారు. అలాగే రవాణా, హమాలీల సమస్యల



పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపిన ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చిత్రు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మార్కెటింగ్ ఏడీ గజానంద్, ఎంపీఐ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ఏజెన్సీ రహదారులు అధ్వానం

విజేత, ఆదిలాబాద్ : ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతంలోని ఇంద్రవెల్లి మండలంలో రహదారులు అత్యంత అధ్వానంగా మారడంతో స్థానిక గిరిజనులు రవాణా పరంగా తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ముత్నూర్ నుంచి కెస్లాపూర్, పాటగూడ, తాటిగూడ, ఓల్‌మద్రి, పిట్టబొంగురం, దస్నాపూర్, దస్నాపూర్‌గూడ గ్రామాలకు, అలాగే వడగాం చౌక్ నుంచి అంజీ, మామిడిగూడ, జైత్రంతండా, జెండాగూడ, వడగాం, బండాపాటగూడ, ఆంధ్‌గూడ, మారుతిగూడ, హీరాపూర్, లాల్‌టేకిడి, గోపాల్‌పూర్, గోపాల్‌పూర్‌గూడ ప్రాంతాలకు మరియు చిచ్‌ధరిఖాన ◌ాపూర రోడ్డు నుంచి సట్వాజీగూడ, మర్కాగూడ, రాంజీగూడ, బుర్సన్‌పటార్ గ్రామాలకు వెళ్లే దారులన్నీ పెద్ద పెద్ద గుంతలు పడి, కంకర తేలి ప్రాణాంతకంగా మారాయి. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గాల్లో రోడ్లు దెబ్బతినడం వల్ల, అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం రాలేకపోతుండడంతో సకాలంలో వైద్యం అందడం లేదని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి



కైనా ఐటీడీఏ (ITDA) అధికారులు స్పందించి, గుంతలమయమైన ఈ రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి తమను ప్రమాదాల బారి నుంచి కాపాడాలని గిరిజన గ్రామస్తులు కోరుతున్నారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,
కొమురంభీం ఆసిఫాబాద్

# ఘనంగా నల్ల పోచమ్మ పండగ





విజేత, మామడ : ఇటీవల మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన గంగా సాగర్ రెడ్డి ని శనివారం రోజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కిషన్ రావు పేట్ సర్పంచ్ రాథోడ్ వసంత్ రావు, జైరాం తాండ సర్పంచ్ జాదవ్ కైలాష్, గాయద్ పెల్లి సర్పంచ్ రాథోడ్ సోనియా సంతోష్, నాయకులు జై సింగ్,రామారావు తదితరులున్నారు.ఇక్కడ ఎంపీడీవో గా ఉన్న సుశీల్ రెడ్డి పదోన్నతి పొంది దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గా నియమితులయ్యారు.

# నూతన అధ్యక్షులను

## సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు







విజేత, ఖానాపూర్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఖానాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిల శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గొర్రె గంగాధర్, అలాగే 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల రమేష్‌లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నూతన అధ్యక్షులు సమష్టిగా కృషి చేసి కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.సన్మాన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు అభిమానులు పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

విజేత

నిజామాబాద్

నిజామాబాద్, కామారెడ్డి

# జనాభా సర్వే 2026 కు సహకరించండి

## - మండల తహసిల్దార్ జె.మల్లయ్య

విజేత, ఏర్గట్ల : జనాభా లెక్కలు 2026 కార్యక్రమము మండలంలో ప్రారంభం అయిందని మండల తహసిల్దార్ జె.మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా మొదటగా గ్రామాలలో ఇండ్ల యొక్క స్థితిగతులు అనగా ఇండ్లు ఏ రకంగా నిర్మించుకున్నారు బిల్డింగు, పెంకుటిల్లు, గుడిసెలు, ఒక ఇంటిలో ఎన్ని కుటుంబాలు నివాసం ఉంటున్నారు.ప్రజల జీవన విధానం వంటకు గ్యాస్ వాడుతున్నారా, కట్టెలు వాడుతున్నారా, త్రాగునీరు ఏ రకంగా వాడుతున్నారు, టాయిలెట్లు ఏ రకమైనవి వాడుతున్నారు, ఏ రకమైన డ్రైనేజీ సిస్టం ఉంది.మొదలగు విషయాలు సర్వే చేసి వివరాలు నమోదు చేస్తారని తహసిల్దార్ తెలిపారు.ఈ సర్వే కు ఎన్యూమరేటర్లు /టీచర్లు ప్రతి ఇంటికి వచ్చి వారు అడిగే ప్రశ్నలకు వివరాలు అందించి వారికి సహకరించాలన్నారు.గ్రామాలలో సర్పంచులు, ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు ఈ సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేటర్లు /టీచర్లకు అన్ని వివరాలు తెలిపేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ సర్వే ద్వారా ప్రజల యొక్క ప్రస్తుత మౌలికమైన జీవన విధానము స్థితిగతులు ప్రభుత్వానికి తెలపడానికి దీని ద్వారా ప్రజల యొక్క మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయుటకు గాను సమాచారము ప్రభుత్వమునకు లభిస్తుందనీ తద్వారా ప్రజల మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయుటకు ఎలాంటి ప్రణాళికలు చేయాలో ప్రభుత్వం చేస్తుందన్నారు.కావున మండలంలోని ప్రజలందరూ ఎలాంటి భయము, అనుమానాలు లేకుండా మీ జీవన స్థితిగతులు చెప్పి సర్వేకు సహకరించాలని ఆయన కోరారు.

# భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులదే

## - విద్యా విజయోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ వెల్లడి







విజేత, నిజామాబాద్ ప్రతినిధి : చక్కటి విద్యాబుద్ధులు నేర్పించి భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించాలని నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యా విజయోత్సవ దినం నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ తో పాటు రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వారోత్సవాలలో భాగంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలను, జిల్లా విద్యాశాఖ సాధించిన ప్రగతి గురించి డీ.ఈ.ఓ అశోక్ ముందుగా నివేదిక రూపంలో తెలియజేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, భావి భారత పౌరులైన విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత గురువులదేనని, అందుకే సమాజంలో గురువులకు ఎంతో గౌరవం, గొప్పస్థానం ఉందని గుర్తు చేశారు. 2047 వరకు భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాలనే ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పాన్ని సాకారం చేసేవిధంగా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ఏ లక్ష్య సాధనకైనా చదువు ఎంతో తోడ్పాటును అందిస్తుందని, విద్యతో కూడి ఉన్న జీవితం ఉన్నతంగా ఉంటుందని అన్నారు. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్న ఫలితంగా ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు నమోదు చేస్తున్నాయని, నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ బడుల విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. అయితే విద్యార్థులు కేవలం మార్కుల సాధనకే పరిమితం కాకుండా, నాణ్యమైన విద్యను ఆర్జించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో మెలుగుతూ, నైతిక విలువలను పెంపొందించుకోవాలని, తల్లిదండ్రులు, గురువుల ఆశీర్వాదం ఉన్నప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగల్గుతామని ఉద్బోధించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, కలలను సాకారం చేసుకునే దిశగా నిజాయితీతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. భవిష్యత్తులో స్థిరపడేందుకు పదవ తరగతి తరువాత ఎంచుకునే మార్గం ఎంతో కీలకం అయినందున, మీకు ఇష్టమైన సబ్జెక్టులతో కూడిన కోర్సుల లో చేరాలని, ఈ విషయంలో ఎవరు ఏం అనుకుంటారో అనే సంశయాలు, మొహమాటానికి లోను కాకూడదని విద్యార్థులకు సూచించారు. ఎంచుకున్న గమ్యాన్ని ఎలా చేరుకోవాలి అనే దానిపై స్పష్టత కలిగి ఉండాలని, ఆ దిశగా అంకిత భావంతో కృషి చేస్తే తప్పకుండా లక్ష్యాన్ని చేరుకోగల్గుతారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన స్వీయ అనుభవాలను గుర్తు చేసుకుంటూ, అపజయాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా నిరంతర కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడకుండా పుస్తక పఠనంను అభిరుచిగా మల్చుకోవాలని, ఇది పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. బలహీనతలను అధిగమిస్తూ, స్పష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే తప్పక విజయం వరిస్తుందని విద్యార్థులకు మార్గోపదేశం చేశారు. ఉపాధ్యాయులు అంటే తనకు ఎంతో గౌరవం అని వెల్లడించిన కలెక్టర్, విద్యార్థులు భవిష్యత్తుకు నష్టం వాటిల్లకుండా తమ గురుతర బాధ్యతకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. అప్పుడే గురువు అనే స్థానానికి మరింత గౌరవం, వన్నె లభిస్తూ సార్థకత చేకూరుతుందని అన్నారు. తల్లిదండ్రులు బాలికల పట్ల వివక్షను చూపకుండా వారిని ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థానాలలో రాణించేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తూ, మెరుగైన విద్యా బోధనకై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే అన్ని ప్రభుత్వ బడులలో సీ.ఎం బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం) పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ మాట్లాడుతూ, విద్యారంగ ప్రాధాన్యతను గుర్తెరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన వద్దే ఉంచుకున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతి సదుపాయాలను కల్పిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళను నెలకొల్పుతోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావిస్తూ వారికి నాణ్యమైన విద్యను బోధించాలని, వారి భవిష్యత్తుకు చక్కటి బాటలు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళలో అత్యధిక మార్కులు సాధించి జిల్లా టాపర్లుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాలు, బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహూకరించారు. బాల సాహిత్య విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను అతిథులు తిలకించారు. ఈ కార్యక్రమంలో బీ.సీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు నర్సయ్య, కృష్ణవేణి, జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, డీసీఈబీ సెక్రెటరీ సీతయ్య, జీఈసీఓ భాగ్యలక్ష్మి , ఎం.ఈ.ఓలు, హెచ్.ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏర్గట్ల లో అగ్ని ప్రమాదం





విజేత, ఏర్గట్ల: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బోడ భూమయ్య ఇంటిలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించి ఇంట్లోని సామాను దగ్ధమైనట్లు మండల తహసిల్దార్ మల్లయ్య తెలిపారు. ఇంటి యజమాని. హైదరాబాదులో నివాసం ఉండటంతో ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించినట్లు అధికారులకు తెలియగానే విద్యుత్ కనెక్షన్ నిలిపివేసి మంటలు ఆర్పివేసినట్లు తెలిపారు. ఇంట్లోని ఫర్నిచర్, ఫ్రిడ్జ్, వస్తువులు కాలి బూడిద అయ్యాయనీ ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఇలాంటి ప్రాణనష్టం సంభవించలేదని సిబ్బంది, అధికారులుస్థానిక ప్రజలు వెంటనే స్పందించి మంటలను అదుపు చేశారు. అన్ని ప్రమాదానికి కారణాలు తెలియరాలేదని తెలిపారు.

# రాజీవ్ మెమోరియల్ సధ్భాబావన్ జ్యోతి యాత్ర కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తమిళనాడు రాష్ట్రం పెరంబుర్ లో ప్రారంభమైన రాజీవ్ మెమోరియల్ సద్భావన జ్యోతి యాత్ర నిజామాబాద్ కు చేరుకుంది. ఆదివారంజిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద నిజామాబాద్ అర్బన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ , జిల్లా కాంగ్రెస్కమిటీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి , రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్ సాధారంగాఆహ్వానం పలికారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ దేశానికి దివంగత నేత రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశం గర్వంగాస్మరించుకుంటోందనీ అన్నారు..దేశం స్వాతంత్ర్యం కోసం, డెవలప్మెంట్ కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబంలో జన్మించిన రాజీవ్ గాంధీ 1984 నుంచి 1989 వరకు భారత దేశ6వ ప్రధానమంత్రిగా సేవలందించారన్నారు.ఆయన పాలనలో టెలికమ్యూనికేషన్, సాంకేతిక విజ్ఞానం, విద్యా రంగంలో కీలక సంస్కరణలు చేపట్టిన ఆధునిక భారత నిర్మాణానికి బలమైనపునాది వేశారన్నారు. యువత సాధికారత, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు అని అన్నారు.ఆధునిక భారత దేశ నిర్మాణానికి ఆయన కలిగిన దూరదృష్టి నేటికీ యువతకు ప్రేరణ గా నిలుస్తుందని ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ ప్రాణాలుఅర్పించిన శ్రీ పెరంబుదూరు నుంచి ఢిల్లీ వరకు ఈ సద్భావన జ్యోతి యాత్ర జరుగుతుందనిఅన్నారు. దానికి కాంగ్రెస్ శ్రేణులు నీరాజనం పలుకుతున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మాజీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగడం సుమన్, సాయి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతనాన్ని కాపాడటంలో బ్రాహ్మణులు ఎల్లప్పుడు ముందుంటారు

## - గోసేవా సమితి జ్యేష్ఠ మాస కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సనాతన ధర్మాన్ని కాపాడటంలో బ్రాహ్మణులు ఎల్లప్పుడూ ముందుంటారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. గో సేవా సమితి ఆధ్వర్యంలో అధిక జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం 108 మంది బ్రాహ్మణ దంపతులకు వాయనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అధిక జ్యేష్ట మాసంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పుణ్యం లభిస్తుందన్నారు. సమితి సభ్యులు గో సేవ చేయడమే కాకుండా.. హిందూ ధర్మాన్ని కాపాడే అనేక కార్యక్రమాల్లో ముందు ఉండడం అభినందనీయం అన్నారు. అలాగే వైశ్యులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గో సేవా సమితి అధ్యక్షుడు వీరమల్లు రమేష్, లక్ష్మీకాంతం గుప్తా, యాదగిరి గుప్తా, యంసాని రవీందర్ గుప్తా, బ్రాహ్మణులపల్లి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ కారులో ఎమ్మెల్యే ధన్ పాల్



విజేత, నిజామాబాద్ : ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ ఆదా చేయాలనే ఉద్దేశంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆదివారం ఈవీ (ఎలెక్ట్రిక్ వెహికల్)లో ప్రయాణించారు. నగరంలోని పలు కార్యక్రమాలకు ఈవీ కారులోనే వెళ్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...యుద్ధ వాతావరణ నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించేందుకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. భారత దేశం 85 శాతం పెట్రోల్, డీజిల్ లను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటామన్నారు. కావున ఆర్థిక మాంద్యాన్ని ముందుగానే అంచనా వేసిన ప్రధాని మోదీ బంగారం, పెట్రోల్, డీజిల్, వంట నూనె తదితర వాటిని ఆదా చేయాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే తాను ఎలక్ట్రిక్ వాహనంలో కార్యక్రమాలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రధాని మోదీ పిలుపును పాటిస్తూ ముందుకెళ్లాలని చెప్పారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని రాస్తారోకో



విజేత, కామారెడ్డి : కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులు గడిచినా కాంటా చేయడంలేదని, కాంటా చేసినా లారీలు రాక ధాన్యం తరలించడంలేదని ఆగ్రహించిన మాల్తుమ్మెద గ్రామ రైతులు రోడ్డెక్కారు. శనివారం గ్రామంలోని జాతీయరహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ‘అధికారులు రావాలి మా ధాన్యం వెంటనే తూకం వేయించి, కొనుగోలు కేంద్రం నుంచి తరలించాలి’ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఆరుగాలం పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడంలో కాలయాలపన చేస్తున్నదని మండిపడ్డారు. ధాన్యం ఎండకు ఎండిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు క్వింటాలుకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



విజేత, రామసముద్రం : సేవా భారతి ఆధ్వర్యంలో శంకర నేత్రలయ హాస్పిటల్ మిషన్ ఫర్ విజన్ చెన్నై వారిచే ఆదివారం బజారు వీధిలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 50 మంది హాజరైనట్లు శంకర నేత్రలయ డాక్టర్ మురళి తెలిపారు.ఇందులో 25 మందికి శుక్లముల ఆపరేషన్ లు చేయాలని వైద్యులు తెలిపారు, వీరందరికి చెన్నై లోని శంకర నేత్రలయంలో ఉచితంగా కంటి శుక్లముల ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు.డాక్టర్ లు, కార్యనిర్వాహకులు మాట్లాడుతూ శంకర నేత్రలయం వారి ఆధ్వర్యంలో గతంలో అనేక వైద్య శిబిరాలు జరిగాయని,వేలాదిమంది పేదలు ఈ ఆసుపత్రి ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకొని, కంటి శుక్లముల ఆపరేషన్ లు కూడ చేయించు కున్నారని తెలిపారు. భవిష్యత్ లో కూడ ఇదే విధంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు జరుగుతాయని, పేదలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, సేవా భారతి రామసముద్రం వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు, ఈ ఉచిత శిబిరంలో పాల్గొన్న డాక్టర్ లు మురళి, భాస్కర్, నరసింహులు గుప్తా, రవీంద్రనాథ్ రెడ్డి, మల్లిఖార్జున రావు, సుదర్శన్ గుప్తా, టీచర్ వెంకటరమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య
### - కేసు నమోదు చేసిన ఎస్సై హృషికేశవరెడ్డి



విజేత, రామసముద్రం : కుటుంబ కలహాలతో మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ బసవన్న కట్ట గ్రామంలో చోటు చేసుకుంది, ఎస్సై హృషికేశవ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం గంగవరం కు చెందిన రమ్య ను బసవన్న కట్టకు చెందిన విజయ్ కుమారుడు తేజ కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఒక కుమార్తె ఉంది.గత కొంత కాలంగా భార్యాభర్త ల మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి.ఈ నేపథ్యంలో రమ్య మనస్తాపం చెంది ఆదివారం ఎలుకలు మందు తాగింది . కుటుంబ సభ్యులు గమనించి రమ్యను హుటాహుటిన పుంగనూరు ఆసుపత్రికి తరలించగా పుంగనూరు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రెపర్ చేశారు, చికిత్స పొందుతూ రమ్య మరణించింది. రమ్య తండ్రి శివయ్య పిర్యాదు పై ఎస్సై హృషి కేశవ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




# పేటలో విద్యార్థులకు ఉచిత బట్టల పంపిణీ

### జీనత్ ఎడ్యుకేషనల్ సొసైటీ సేవలు అభినందనీయం

### తహసిల్దార్ షేక్ హుస్సేన్, సిఐ రమేష్, మున్సిపల్ డిఈ షేక్ రహీం





విజేత, చిలకలూరిపేట : మదర్సా జీనతుల్ ఖురాన్ మరియు జీనత్ ఇంగ్లీష్ అండ్ ఉర్దూ మీడియం స్కూల్ నందు విద్యార్థులకు ఉచిత బట్టల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల తహసిల్దార్ షేక్ హుస్సేన్ , పట్టణ సిఐ రమేష్ మరియు మున్సిపల్ డిఈ షేక్ రహీం విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పేద విద్యార్థులకు ఎంతో క్రమశిక్షణతో కూడిన ఉచిత విద్యను అందించడమే కాకుండా, ఉచితంగా బట్టలను కూడా పంపిణీ చేయడం గొప్ప విషయమని కొనియాడారు. సమాజంలో పేద విద్యార్థులకు నాణ్యమైన చదువును అందిస్తూ అండగా నిలుస్తున్న జీనత్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పఠాన్ ఖలీద్ ఖాన్ సేవా నిరతిని, వారి లయబిలిటీని అధికారులు ముక్తకంఠంతో ప్రశంసించారు.కార్యక్రమంలో లక్కీ రోడ్ లైన్స్ మరియు పెట్రో ప్లాజా అధినేత ఎం డి యూసుఫ్ అలీ , మదర్సా సెక్రెటరీ షేక్ అబ్దుల్ రహమాన్ (కాటన్) పాల్గొని ప్రసంగించారు. వీరితో పాటు ముక్తి అనస్ ఖాన్ , షేక్ బిలాల్ , షేక్ బాజీ (ఆర్మీ), షేక్ భారీ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు నిరసన కార్యక్రమం





విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి యుబిఎన్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విరామ సమయంలో ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు వారికి దారాదత్తం చేయడంపై ధర్నా,నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా యు బి ఎన్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని, బస్సుల సంఖ్య పెరిగితే గాని స్త్రీశక్తి పథకం విజయవంతం కాదని,పదివేల బస్సులు కొనుగోలు చేయాలని,2000 మంది సిబ్బందిని రిక్రూట్ చేయలన్నారు.అలాగే పాత పద్ధతిలోనే రిఫెరల్ వైద్య విధానం ఉండాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పి అర్ సి కమిషన్ వేయాలని,కొత్త డిఏ,ఐఆర్ ప్రకటించాలని, మెకానికులకి 12 సంవత్సరాలు ఇంక్రిమెంట్లో ఇబ్బందులను తొలగించాలని,ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో డిపోలను ఖాళీ చేయించే విధానం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ కృష్ణ,ఎల్ వి ఎస్ నారాయణ,బివివి ప్రసాద్, వీనం లోవరాజు, జి ఎస్ నారాయణ,గ్యారేజీ ప్రసాద్, వివి ప్రసాద్, బిఆర్ఎల్ రావు, నల్ల శ్రీను, పద్మావతి,విజయ,అప్పలరాజు,డీకే రాజు,కుమారి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..
### - సర్వదర్శనానికి 18 గంటల సమయం



విజేత, తిరుమల : తిరుమల గిరిలో భక్తుల రద్దీ సాధారణం కంటే భారీగా పెరగడంతో, స్వామివారి నామస్మరణతో కొండంతా కోలాహలంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్టుమెంట్లు పూర్తిగా నిండిపోవడంతో, టోకెన్లు లేని భక్తులు వెలుపల శిలాతోరణం వరకు సుదీర్ఘమైన క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉచిత సర్వదర్శనానికి (టోకెన్లు లేని భక్తులకు) దాదాపు 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. కాగా, శనివారం ఒక్కరోజే స్వామివారిని 90,011 మంది భక్తులు దర్శించుకోగా, వారిలో 39,083 మంది మొక్కుల రూపంలో తలనీలాలు సమర్పించుకున్నారు; అలాగే భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ. 3.76 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

## తిరుమలలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు భారీగా టోల్ ఫీజు..?



విజేత, తిరుమల : తిరుమల పవిత్రతను, పర్యావరణాన్ని కాపాడేందుకు టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర కీలక సంస్కరణలను ప్రకటించారు. కొండపై కాలుష్యాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్ వాహనాలపై భారీ టోల్ ఫీజు విధించి, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. అయితే ఈ నిర్ణయం వెంటనే అమలు కాదని స్పష్టం చేశారు. అలాగే, అలిపిరి వద్ద రూ.500 కోట్లతో 150 ఎకరాల్లో వసతి, పార్కింగ్ సదుపాయాలతో కూడిన భారీ టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. దీంతో పాటు తిరుమలను 'సైలెన్స్ జోన్'గా మార్చి శబ్ద కాలుష్యాన్ని 80 శాతం తగ్గించడం, రూ.100 కోట్లతో అన్నదాన వంటశాలను ఆధునికీకరించడం వంటి పనులు చేపట్టనున్నారు. భక్తుల దర్శనాన్ని మరింత ప్రశాంతంగా, ఆధ్యాత్మికంగా మార్చడమే ఈ సంస్కరణల ముఖ్య ఉద్దేశమని ఈవో వివరించారు.

# యూఏఈ అణు విద్యుత్ కేంద్రం లక్ష్యంగా డ్రోన్ దాడి

విజేత, అంతర్జాతీయం : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)లోని అత్యంత కీలకమైన బరాకా అణువిద్యుత్ కేంద్రంపై గుర్తుతెలియని దుండగులు డ్రోన్లతో దాడికి తెగబడటం అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపింది. ఈ భీకర డ్రోన్ దాడి కారణంగా అణు ప్లాంట్ ప్రాంగణంలోని ఒక ప్రధాన విద్యుత్ జనరేటర్ వద్ద భారీగా మంటలు చెలరేగినప్పటికీ, అబుదాబీ అధికార యంత్రాంగం సకాలంలో స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, అణు రియాక్టర్లకు ఎలాంటి నష్టం వాటిల్లకపోవడంతో పాటు రేడియేషన్ ముప్పు లేదా లీకేజీ సమస్యలు తలెత్తలేదని అధికారులు అధికారికంగా స్పష్టం చేశారు. అయితే, ఈ దాడికి తామే ఒడిగట్టామని ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ లేదా దేశం బహిరంగంగా ప్రకటించనప్పటికీ, ప్రాంతీయ సమీకరణాల నేపథ్యంలో ఈ దాడి వెనుక ఇరాన్ హస్తం ఉండి ఉండవచ్చని రక్షణ రంగ నిపుణులు బలంగా అనుమానిస్తున్నారు. ఇటీవల



చోటుచేసుకున్న పశ్చిమాసియా యుద్ధ సమయంలో ఇజ్రాయెల్‌కు చెందిన అత్యాధునిక 'ఐరన్ డోమ్' క్షిపణి రక్షణ వ్యవస్థలకు, వారి సైనిక దళాలకు యూఏఈ తన భూభాగంలో ఆశ్రయం కల్పించడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహంతో ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గతంలో కూడా అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ వరుస దాడులు చేసిన చరిత్ర ఉండటం, ప్రస్తుతం అమెరికా-ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణకు సంబంధించిన శాంతి చర్చలు పూర్తిగా నిలిచిపోవడం, దానికి ప్రతిచర్యగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా వారి ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధిస్తున్న అత్యంత ఉద్రిక్త పరిస్థితుల నడుమ ఈ అణు కేంద్రంపై దాడి జరగడం చూస్తుంటే, ఇది పశ్చిమాసియాలో ముదురుతున్న వ్యూహాత్మక యుద్ధంలో భాగమేనని స్పష్టమవుతోంది.

# రష్యాలో డ్రోన్ దాడి.. భారతీయుడి మృతి..

విజేత, అంతర్జాతీయం : రష్యా రాజధాని మాస్కోలో జరిగిన డ్రోన్ దాడిలో ఒక భారతీయ కార్మికుడు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారనే విషయాన్ని రష్యాలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. ఈ దారుణ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఎంబసీ అధికారులు, వెంటనే ఘటనాస్థలిని సందర్శించడంతో పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, బాధిత కార్మికులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు స్థానిక అధికార యంత్రాంగంతోనూ, సంబంధిత కంపెనీ యాజమాన్యంతోనూ కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఉక్రెయిన్ దేశం రష్యాపై మరోసారి వందలాది డ్రోన్లతో విరుచుకుపడటంలో భాగంగానే ఈ ఘోరం జరగ్గా, గడిచిన 24



గంటల్లో మాస్కో సహా పలు ప్రాంతాలపై ప్రయోగించిన డ్రోన్లలో 556 డ్రోన్లను తమ రక్షణ శాఖ విజయవంతంగా కూల్చివేసిందని రష్యా ప్రకటించింది. కాగా, మాస్కో ఇటీవల తమపై జరిపిన దాడులకు ప్రతీకారంగానే ఈ భారీ వైమానిక దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వయంగా సమర్థించుకోవడంతో ఇరు దేశాల మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

# ఐసిస్ అగ్ర కమాండర్ ను మట్టుబెట్టిన అమెరికా

విజేత, అంతర్జాతీయం : ప్రపంచంలోనే అత్యంత క్రియాశీలక ఉగ్రవాది, ఐసిస్ (ISIS) అగ్ర కమాండర్ అయిన అబూ-బిలాల్ అల్-మిసుకీని నైజీరియాలో ఆ దేశ సైన్యంతో కలిసి అమెరికా దళాలు నిర్వహించిన ఉమ్మడి ఆపరేషన్‌లో మట్టుబెట్టినట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్' ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ కీలక ఆపరేషన్‌కు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ట్రంప్, ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న అల్-మిసుకీ ఆఫ్రికాలో దాక్కోవచ్చని భావించాడని, కానీ అక్కడ కూడా అమెరికా గూఢచార వర్గాలు ఉన్నాయనే విషయాన్ని అతడు ఊహించలేకపోయాడని పేర్కొన్నారు. 1982లో నైజీరియాలోని బోర్నో ప్రాంతంలో జన్మించి, పశ్చిమాఫ్రికాలోని ఇస్లామిక్ స్టేట్ విభాగానికి అగ్ర నేతగా ఎదిగిన అల్-మిసుకీ.. ఉగ్ర ముఠాలకు వ్యూహాత్మక సూచనలివ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడేవాడని, అతని మరణంతో ఐసిస్ గ్లోబల్ నెట్‌వర్క్‌కు కోలుకోలేని భారీ దెబ్బ తగిలిందని ట్రంప్ వివరించారు. కాగా, 2023 జూన్‌లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హయాంలోనే ఇతడిని ప్రపంచ ఉగ్రవాదిగా ప్రకటించగా, తాజా ఉమ్మడి దాడుల ఫలితంగా అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే, అలాగే అమెరికన్లపై దాడులకు ప్రణాళికలు రచించే ప్రమాదం శాశ్వతంగా తప్పినట్లయింది.

# 20 మందితో కొత్త క్యాబినెట్

## - గవర్నర్‌కు లిస్ట్ అందజేసిన సతీశన్

విజేత, తిరువనంతపురం (కేరళ) : కేరళలో ఘన విజయం సాధించిన యూడీఎఫ్ కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్‌తో పాటు మరో 20 మంది క్యాబినెట్ మంత్రులు మే 18న తిరువనంతపురం సెంట్రల్ స్టేడియంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన జాబితాను సతీశన్ ఆదివారం గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌కు అందజేశారు. మంత్రివర్గంలో రమేష్ చెన్నితాల, మురళీధరన్, సన్నీ జెసెఫ్ వంటి సీనియర్ కాంగ్రెస్ నేతలకు చోటు దక్కగా, స్పీకర్‌గా తిరువాంచూర్ రాధాకృష్ణన్ ఎంపికయ్యారు. మే 4 నుంచి కొనసాగిన సీఎం ఎంపిక సస్పెన్స్‌కు తెరదించుతూ అధిష్టానం సతీశన్‌ను ఎంపిక చేసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 140 స్థానాలకు గానూ యూడీఎఫ్ 102 సీట్లు సాధించగా, ఎల్‌డీఎఫ్ 35, బీజేపీ 3 స్థానాలకే పరిమితమయ్యాయి.




# స్వీడన్ గగనతలంలో మోదీ విమానానికి రక్షణగా గ్రిపెన్ జెట్స్



విజేత, అంతర్జాతీయం : ఐదు దేశాల విదేశీ పర్యటనలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE), రెండు రోజుల నెదర్లాండ్స్ పర్యటనలను విజయవంతంగా ముగించుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, అక్కడ 17 కీలకమైన అంశాలపై ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకున్న అనంతరం నేరుగా స్వీడన్ చేరుకున్నారు. ఆదివారం ఆయన ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం స్వీడన్ గగనతలంలోకి ప్రవేశించగానే, ఆ దేశ వైమానిక దళానికి చెందిన అత్యంత ప్రతిష్టాత్మక, అత్యాధునిక రక్షణ విమానాలైన 'గ్రిపెన్ జెట్స్' ఎస్కార్ట్‌గా వచ్చి ఆయనకు గాల్లోనే ఘనస్వాగతం పలికాయి. స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ ఆహ్వానం మేరకు మే 17, 18 తేదీల్లో గోతెన్‌బర్గ్ నగరంలో సాగనున్న ఈ చారిత్రాత్మక పర్యటనలో భాగంగా, ఇరు దేశాల ప్రధానులు ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వ్యూహాత్మక రక్షణ సహకారం, అంతర్జాతీయ వ్యాపార వాణిజ్య వృద్ధిపై విస్తృతంగా చర్చించనున్నారు. ఇప్పటికే 2025 నాటికి ఇరు దేశాల మధ్య పరస్పర వాణిజ్యం 7.75 బిలియన్ డాలర్లకు చేరుకోగా, తాజా భేటీలో గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), సురక్షిత సరఫరా వ్యవస్థ (సప్లై చైన్), అంతరిక్ష పరిశోధనలు (స్పేస్ కోఆపరేషన్), స్టార్టప్స్ మరియు పర్యావరణ పరిరక్షణ వంటి భవిష్యత్తు ఆధారిత రంగాలలో సరికొత్త మైలురాళ్లను అధిగమించేలా సరికొత్త ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు.

# గోవుల బర్త్ సర్టిఫికెట్ చూపించాల్సిందే..

## వాహనాన్ని అడ్డుకున్న బెంగాల్ ఎమ్మెల్యే

విజేత, కలకత్తా : గోవుల అక్రమ రవాణాపై బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో, హింగల్‌గంజ్ నియోజకవర్గ బీజేపీ



మహిళా ఎమ్మెల్యే రేఖా పాత్ర శనివారం లేబుఖలీ ప్రాంతంలో పశువులను తరలిస్తున్న ఒక వాహనాన్ని అడ్డుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాల ప్రకారం 14 ఏళ్ల లోపు ఉన్న గోవులను కబేళాకు తరలించరాదని స్పష్టం చేసిన ఆమె, వాహనంలోని ఆవులను కిందకు దింపించి వాటికి గడ్డి, నీళ్లు సమకూర్చారు. కబేళాకు తరలించాలంటే ఆవుల వయసును ధృవీకరించే బర్త్ సర్టిఫికెట్ చూపించాల్సిందేనని, లేదంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె పట్టుబట్టగా, ప్రభుత్వ ఈ కొత్త ఆదేశాలపై అధికార తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేసింది


# పోలీస్, ఖైదీ మధ్య తీవ్ర ఘర్షణ.. చివరికి..



విజేత, పంజాబ్ : పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో వైద్య పరీక్షల అనంతరం తిరిగి జైలుకు తరలిస్తుండగా నసీబ్ సింగ్ అనే విచారణ ఖైదీ తప్పించుకోవడానికి ప్రయత్నించి, సీనియర్ కానిస్టేబుల్ జస్‌దీప్ సింగ్‌పై పదునైన ఆయుధంతో ఘాతుకానికి తెగబడ్డాడు. ఆటోలో ప్రారంభమైన ఈ పెనుగులాట రోడ్డుపైకి చేరగా, ఆస్తమాతో బాధపడుతున్న కానిస్టేబుల్‌పై ఖైదీ పదేపదే నిష్ఠూరంగా దాడి చేస్తూ పలుచోట్ల పొడిచాడు. నిందితుడిని అడ్డుకునేందుకు తీవ్రంగా శ్రమించిన కానిస్టేబుల్, పరిస్థితి చేదాటిపోవడంతో ప్రాణరక్షణ కోసం తప్పనిసరి పరిస్థితుల్లో తుపాకీ తీసి కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో తీవ్ర బుల్లెట్ గాయాలైన ఖైదీ నసీబ్ సింగ్ అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మరణించిన ఖైదీపై గతంలోనే హత్య, హత్యాయత్నంతో సహా ఏడు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘోర ఘర్షణకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి నెటిజన్లను తీవ్రంగా కలవరపెడుతున్నాయి.


## నేటి నుంచే 'పెద్ది' పోరాటం

### - ముంబైలో ట్రైలర్ టేకోవర్ కు అంతా రెడీ!



రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ సిద్ధమైంది. మే 18న మధ్యాహ్నం 3 గంటలకు ఈ ట్రైలర్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా జగపతి బాబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను మే 17న మేకర్స్ రిలీజ్ చేశారు. విజయనగరం నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే పాటలతో అంచనాలు పెంచిన ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.







## విజయ్ నాకు సమవుజ్జీ కాదు

### - రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు

తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని.. అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మరోవైపు విజయ్ సీఎంగా గెలవకూడదని తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదని రజినీకాంత్ చెప్పారు. విజయ్‌ను తనకు సమవుజ్జీగా భావించడం లేదన్నారు. తమ వయసులో 28 ఏళ్ల వ్యత్యాసం ఉందన్నారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడతాను గానీ, విజయ్ విషయంలో అలాంటిదేమీ లేదన్నారు. రెండు ప్రధాన పార్టీలను ఢీకొని గెలిచిన విజయ్‌కు తాను శుభాకాంక్షలు తెలిపానని గుర్తుచేశారు. ఇటీవల ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి విజయ్ గురించి ప్రస్తావించగా రజినీకాంత్ నవ్వుతూ వెళ్లిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడాన్నీ రజినీ తాజాగా ప్రస్తావించారు. ఎవరో వ్యక్తి ఫోన్‌లో రికార్డు చేస్తూ అడిగిన ప్రశ్నకు తాను స్పందించలేదన్నారు. తాను అనవసరంగా ఇతర విషయాల గురించి మాట్లాడే వ్యక్తిని కాదన్నారు.






## సాత్విక్ – చిరాగ్ జోడీకి చుక్కెదురు.. రన్నరప్‌గానే స్వదేశానికి..!

థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్లో భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ – చిరాగ్ శెట్టికి నిరాశ ఎదురైంది. ఆదివారం జరిగిన టైటిల్ పోరులో ఇండోనేషియాకు చెందిన లియో రాలీ కర్నాండో – డానియెల్ మార్టిన్ ద్వయం చేతిలో గట్టిగా పోరాడినా వీరికి ఓటమి తప్పలేదు. సెమీఫైనల్లో మలేషియా షట్లర్లపై సంచలన విజయంతో కెరీర్‌లో తొలిసారి ఈ సీజన్ ఫైనల్‌కు దూసుకెళ్లిన సాత్విక్–చిరాగ్ జంట, చివరకు రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇండోనేషియా జోడీ చేతిలో ఈ భారత ద్వయానికి ఇదే తొలి పరాజయం.




## పంజాబ్ పై విజయంతో ప్లే ఆఫ్స్‌లో ఆర్సీబీ..!




తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని.. అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మరోవైపు విజయ్ సీఎంగా గెలవకూడదని తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదని రజినీకాంత్ చెప్పారు. విజయ్‌ను తనకు సమవుజ్జీగా భావించడం లేదన్నారు. తమ వయసులో 28 ఏళ్ల వ్యత్యాసం ఉందన్నారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడతాను గానీ, విజయ్ విషయంలో అలాంటిదేమీ లేదన్నారు. రెండు ప్రధాన పార్టీలను ఢీకొని గెలిచిన విజయ్‌కు తాను శుభాకాంక్షలు తెలిపానని గుర్తుచేశారు. ఇటీవల ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి విజయ్ గురించి ప్రస్తావించగా రజినీకాంత్ నవ్వుతూ వెళ్లిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడాన్నీ రజినీ తాజాగా ప్రస్తావించారు. ఎవరో వ్యక్తి ఫోన్‌లో రికార్డు చేస్తూ అడిగిన ప్రశ్నకు తాను స్పందించలేదన్నారు. తాను అనవసరంగా ఇతర విషయాల గురించి మాట్లాడే వ్యక్తిని కాదన్నారు.

## రాజస్థాన్‌కు ఢిల్లీ షాక్

### - ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం..!





ప్లే ఆఫ్స్ రేసుకు ఆమడ దూరంలో నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఐదో స్థానంలోని రాజస్థాన్ రాయల్స్‌కు షాకిచ్చింది. భారీ ఛేదనలో ఓపెనర్లు కేఎల్ రాహుల్(56), పొరెల్(51).. శతక భాగస్వామ్యంతో గెలుపు పునాది వేశారు. కానీ టపటపా మూడు వికెట్లు పడడంతో రాజస్థాన్ పోటీలోకి వచ్చింది. కానీ అక్షర్ పటేల్ (34 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు ఇంప్యాక్ట్ సబ్ అశుతోష్(18 నాటౌట్) మెరుపులు తోడవ్వగా ఢిల్లీ 5 వికెట్లతో గెలుపొంది ఆశలు సజీవంగా ఉంచుకుంది. పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ రేసులోని జట్లకు వరసగా షాక్‌లు తగులుతున్నాయి. చావోరేవో పోరులో రాజస్థాన్‌ను 193కే నిలువరించిన ఢిల్లీకి ఓపెనర్లు కేఎల్ రాహుల్(56), అభిషేక్ పొరెల్(51) అదిరే ఆరంభమిచ్చారు. పట్టుదలగా ఆడిన ఈ ఇద్దరూ రాజస్థాన్ బౌలర్లకు అవకాశమివ్వకుండా బౌండరీలతో లక్ష్యాన్ని కరిగించారు. పవర్ ప్లేలో కొట్టిన ఈ ద్వయం శతక భాగస్వామ్యంతో ఢిల్లీని గెలుపు దిశగా నడిపింది. పదో ఓవర్ తర్వాత పొరెల్ ఔటైనా.. సహిల్ పరాఖ్(9) తోడుగా రాహుల్ ఇన్నింగ్స్ నిర్మించాడు. పరాఖ్‌ను ఔట్ చేసి ఈ జోడీని విడదీశాడు అర్చర్.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.